Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, మే 22, 2026 | సంపుటి - 20 | సంచిక 243 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


దేశం కోసం ప్రాణాలర్పించిన
## మహానేత

సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్

రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్

హైదరాబాద్ : దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎం తో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు.



2లో





| కేటగిరి | పాత వేతనం | కొత్త వేతనం |
|---|---|---|
| అన్‌స్కిల్డ్ కార్మికులు | రూ.12 వేలు | రూ.16 వేలు |
| సెమీ స్కిల్డ్ కార్మికులు | రూ.13 వేలు | రూ.15 వేలు |
| స్కిల్డ్ కార్మికులు | రూ.17 వేలు | రూ.18 వేలు |

# కార్మికులకు భారీ శుభవార్త
## కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

తరువాయి 2లో



ఘనంగా సరస్వతీ
## పుష్కరాలు ప్రారంభం

కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు

కాళేశ్వరం : సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారం భించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది.

తరువాయి 2లో



లోన్ రికవరీ
## ఆడగాలకు కళ్లెం

కొత్త నిబంధనలు ప్రతిపాదించిన ఆర్‌బిఐ

కస్టమర్లను వేధించే చర్యలపై కఠిన ఆంక్షలు

న్యూఢిల్లీ : రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది. వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపి వేయడం వంటివి బ్యాంకులు

2లో

మణుగూరు-రామగుండం
## రైల్వే లైన్‌కు ఆమోదం?

రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం

మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ

రైల్వే ప్రాజెక్టులపై అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభు త్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోద ముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం

2లో

కొనుగోలు కేంద్రాల్లో
## మరణ మృదంగం

రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా

ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు

23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి

సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మిటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు..

తరువాయి 2లో

'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026
## మహానాడు నిర్వహణ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్చ

పెట్టుబడులు, యువతకు అవకాశాలపైనా ప్రస్తావన

టిడిపి పొలిట్ బ్యూరోలో పలు అంశాలపై చర్చ



**2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని పొలిట్‌బ్యూరో టిడిపి నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మహిళా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, మహిళల భాగస్వామ్యంతో అమలు చేసిన కార్యక్రమాలను మహానాడు వేదికగా ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు.**

అమరావతి : మహిళల భాగస్వామ్యంతోనే ప్రతి సంక్షేమ పథకాన్ని రూపొందించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై మహానాడులో సమగ్ర చర్చ జరగాలని దిశానిర్దేశర చేశారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమా వేశం గురువారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది.




## ఎబోలా వైరస్ విజృంభణ

ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా

ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ

న్యూఢిల్లీ : ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన

2లో

చంద్రబాబు సిఎంగా ఉండడం
## ఎపి దురదృష్టం



మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా

ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు

స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు

పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం

మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్

అమరావతి : చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది.

తరువాయి 2లో

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు.రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనికుడు రాజీవ్ అని చెప్పుకొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం?

పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది.మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటిఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఎబోలా వైరస్ విజృంభణ

'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసోలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

చెన్నై,మే21 : తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్‌ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్‌ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే.

# కార్మికులకు భారీ శుభవార్త

'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు.అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణ మృదంగం

రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# 'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026 మహానాడు నిర్వహణ

నూతన కార్యవర్గం, పొలిట్‌బ్యూరో నియామకం తర్వాత తొలిసారి ఈ భేటీ జరిగింది. ఈ సమావేశానికి వర్చువల్‌గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ భేటీలో మహానాడు నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహానాడు వేదికగా చేపట్టాల్సిన తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై విస్తృతంగా చర్చించారు. ఈసారి మహానాడులో మొత్తం 20 కీలక తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 10 తీర్మానాలు, తెలంగాణకు సంబంధించిన 4 తీర్మానాలు, అండమాన్‌కు సంబంధించిన ఒక తీర్మానం, ఉమ్మడి అంశాలపై 4 తీర్మానాలు, రాజకీయ తీర్మానాలు ఉండనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడులు, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న లబ్దిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లేలా మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి రెండు రోజుల ముందే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అగ్రనాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు అందరినీ మహానాడులో భాగస్వాములను చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహానాడు ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని అన్ని క్లస్టర్లలో దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహాలకు నివాళులు అర్పించి కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన రాజకీయ, సామాజిక మార్పులను మహానాడు వేదికగా ప్రదర్శించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు. పొలిట్ బ్యూరో సమావేశంలో వైసీపీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్న 'గొడ్డలి పార్టీ కుట్రలను' మహానాడు వేదికగా ప్రజల ముందుంచాలని నిర్ణయించారు. అలాగే 'నా దేశం-నా బాధ్యత' పేరుతో పొదుపు చర్యలు, సామాజిక బాధ్యతలపై ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు.

# చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు.అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళు న్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్‌పై ఉన్న పన్నులను తగ్గించి ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని జగన్ గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని అన్నారు. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్‌పై ఇప్పటికే రూ.4 వరకు అదనపు భారం పెరిగిందని ఆరోపించిన జగన్, చంద్రబాబు గతంలో చెప్పిన మాటల ప్రకారం ఇప్పుడు లీటర్‌కు కనీసం రూ.8 తగ్గించాలి కదా అని ప్రశ్నించారు. ÷ూష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పెట్రోలు, డీజిల్ కొరతపై కూడా జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఏప్రిల్ చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెట్రోలు బంకుల వద్ద బారులు తీరారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలు తీర్చాల్సిన ముఖ్యమంత్రి, అమరావతి కాంట్రాక్టర్లకు రిటైల్ అవుట్‌లెట్ల నుంచి పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. బల్క్‌లో డీజిల్ కొనుగోలు చేస్తే ధర రూ.150 పైగా ఉంటుందని, కానీ రిటైల్ ధర రూ.101 మాత్రమే ఉండటంతో కొందరికి లాభం చేకూర్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించిందని జగన్ తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్ల నుంచి కమర్షియల్ అవసరాలకు ఇంధనం వాడకూడదని కేంద్రం స్పష్టం చేస్తూ రాష్ట్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా సంక్షోభ సమయంలో కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారని ప్రభుత్వం పై జగన్ విమర్శలు గుప్పించారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు.సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# లోన్ రికవరీ ఆడగాలకు కళ్లెం

చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయకూడదని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్ట్స్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/ వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

# ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

### ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ,మే21 : ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో వరిపొలం దగ్ధం

### పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు వినతి

పెద్దపల్లి,మే21 : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేటలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన పుల్లూరి సాగర్ కు చెందిన 1.20 గుంటల వరి పొలం మంటల్లో కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపాడు. సాగర్ కు గ్రామ శివారులో ఎకరా 20గుంటల వరి పొలం ఉంది. హార్వెస్టర్లు రాక పొలం కోయలేదు. గురువారం ఉదయం ఓ గ్రామానికి చెందిన హార్వెస్టర్ పొలం కోయడానికి రాగా అప్పటికే మంటల్లో కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్షా యాభైవేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. గ్రామ శివారులో మిట్ట మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యకాలుకు నిప్పంటించడంతో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, తాటిచెట్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. రూ.లక్షల్లో ఆస్థినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. గ్రామస్తుల్గ ÷ర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. ఫైర్ ఇంజన్ వచ్చే సరికి పొలం మొత్తం మంటల్లో బూడిదైంది. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

పెద్దపల్లి,మే21 .: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేపట్టాలని తహసీల్దార్ మద్దసాని రమేష్, ఎంపీడీవో తూమట్ల విజయ్ కుమార్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, నవాబుపేట, గాగి రెడ్డిపల్లె, ఇందుర్తి, గునుకులపల్లి, ఓగులాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్రాక్టర్లను అందుబాటులో ఉంచుకొని వెనువెంటనే రైస్ మిల్లులకు ధాన్యాన్ని అన్లోడ్ కి పంపించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, నాయకులు చిట్టిమల్ల రవీందర్, బడుకోలు దేవేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో మంటలు

### దాదాపు వంద ధాన్యం బస్తాలు బుగ్గి

ఖమ్మం,మే21 : ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో ఆ మంటలు గాలికి వ్యాపించి కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యం బస్తాలకు అంటుకున్నాయి. దీంతో అక్కడ కాంటాలు వేసి ఉంచిన వరి బస్తాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. రైతులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, గాలులు బలంగా వీయడంతో మంటలు అదుపులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినా స్పందన ఆలస్యమైందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో సుమారు వంద ధాన్యం బస్తాలు దగ్ధమయ్యాయని, లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి రాకపోతే ఇంకా పెద్ద ఎత్తున ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి, కాంగ్రెస్‌ల పాలన సాగుతోంది

### సర్ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పార్టీ సభ్యత్వ నమోదులో బాజిరెడ్డి

నిజామాబాద్,మే21 : తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పరిపాలన సాగిస్తున్నాయని ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సభ్యత నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ నాయకులు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం స్నేహపూర్వకంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసి కుటిల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విట్టల్ రావు, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## దళారుకుల ధాన్యం అమ్ముకోవద్దు

### రైతులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి సూచన

ఆసిఫాబాద్,మే21 : రైతులు తాము పండించిన జొన్న ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మార్కెట్ కమిటీ గోదాంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో క్వింటాల్ జొన్నలకు మద్దతు ధర రూ. 3,699 ప్రభుత్వం చెల్లించి కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమేత విశ్వనాథ్ రావు, జైనూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, జైనూర్ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, ఆసిఫాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ హాజరయ్యారు.

# సమస్యలు ప్రస్తావిస్తే వ్యక్తిగత దూషణలా?

### ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడంలో విఫలం

### ఇసుక అక్రమ రవాణా చేస్తున్నదెవరో చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ సవాల్

పెద్దపల్లి,మే21 : పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యలు, మట్టి తరలింపు లాంటి అంశాలపై తాను మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడితే.. రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా.. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న చింతకుంట విజయరమణారావు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ఆయన సంస్కారానికే నిదర్శనమని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హితవు పలికారు. గురువారం పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లుచ్చా పని చేసేటోడికి అందరూ లుచ్చలాగే కనిపిస్తారని, దొంగ పని చేసేటోడికి అందరూ దొంగలాగే కనిపిస్తారు..'అంటూ చురకలు అంటించారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం అనేది అప్పటి ప్రభుత్వ పథకం 'మిషన్ కాకతీయ'లో భాగం అన్నారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో



పడాలి, భూసారం పెరగాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ఆ పథకం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మైనింగ్, ఇరిగేషన్ శాఖల ద్వారా నియంత్రణ తీసుకువచ్చి రైతులకు మట్టి వినియోగం ప్రోత్సహించిందని గుర్తు చేశారు. ఇసుక అక్రమాల అంశంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్యపల్లి, నారాయణపూర్, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని గుర్తు చేశారు. ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు, అబద్దాలతో గెలిచారని ఆరోపిస్తూ, ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజల నమ్మకంతో ఒంటరిగానే వెళ్తానని, కొందరిలా వంద మందిని వేసుకుని తిరగాల్సిన భయం తనకు లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ బురదజల్లే ప్రయత్నాలు మానుకుని, మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్యేకు హితవు పలికారు. వరి, మొక్కజొన్న రైతుల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్ లో జరుగుతున్న అక్రమాలు, బార్దాన్ కొరత, మట్టి–ఇసుక దందాలు, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి వంటి అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రాత్రి పగలు అనకుండా అక్కడే తింటూ, అక్కడే పడుకుంటూ కాపలా కాస్తున్న పరిస్థితిని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు పక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి, పెద్దపల్లి వంటి ప్రాంతాల్లో గతంలో కూడా రైతులు మొక్కజొన్నను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకున్నారని పేర్కొన్నారు. ఇదేదో కొత్త విషయం జరిగినట్టు మాట్లాడుతున్నారన్నారు.

## జాతీయ రహదారిపై కంటెయినర్‌లో మంటలు

### మంటల ధాటికి 8 కొత్త కార్లు బుగ్గి

మెదక్,మే21 : మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్–44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఎగిసిపడటంతో జాతీయ రహదారిపై భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగారహదారిపై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రతా చర్యల్లో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం వల్లే ఈ మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

### ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు

### పిడుగురాళ్లలో 48.1ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు

హైదరాబాద్/విజయవాడ,మే21 : ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

### గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,మే21 : తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ÷రిలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## నేడు ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ మ్యాచ్

### బ్లాక్‌లో టిక్కెట్ల దందా...దందాపై పోలీసుల ఆరా

హైదరాబాద్,మే21 : ఉప్పల్ స్టేడియం వేదికగా శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు భారీ డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం టికెట్ల బ్లాక్ మార్కెట్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టికెట్ల అమ్మకాలు ప్రారంభమైన వెంటనే 'సోల్డ్ అవుట్' కావడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఠాలు ముందుగానే భారీ సంఖ్యలో టికెట్లు కొనుగోలు చేసి, వాటిని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో నిజమైన క్రికెట్ అభిమానులకు టికెట్లు దొరకకుండా పోతున్నాయని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ప్రత్యేకంగా జొమాటో డిస్ట్రిక్ యాప్స్ ద్వారా జరిగిన బుకింగ్‌లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టికెట్లను బ్లాక్ మార్కెట్‌కు మళ్లించారని అభిమానులు ఆరోపిస్తున్నారు. సాధారణ ధరలకు లభించాల్సిన టికెట్లు పలుమార్లు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, దీంతో నిజమైన అభిమానులు మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కోల్పోతున్నారని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై మల్కాజ్‌గిరి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. బ్లాక్ టికెట్ల విక్రయాలపై ఇప్పటివరకు 10 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు స్టేడియం పరిసర ప్రాంతాలు, ఆన్‌లైన్ ఎ÷–లాట్‌ఫార్మ్‌లు, సోషల్ మీడియాపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. టికెట్లను అక్రమంగా అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభిమానులు కూడా అధికారిక ప్లాట్‌ఫాంల ద్వారానే టికెట్లు కొనుగోలు చేయాలని, బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇవ్వొద్దని సూచించారు. ఐపీఎల్ మ్యాచ్‌లకు భారీ డిమాండ్ ఉండటంతో ప్రతి సీజన్‌లో బ్లాక్ టికెట్ల సమస్య తలెత్తుతోంది. ఉప్పల్‌లో రేపు జరిగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మ్యాచ్‌కు భారీ క్రేజ్ ఉండటంతో బ్లాక్ టికెట్ల దందా మరింత పెరిగిందని అభిమానులు చెబుతున్నారు.

## పుల్వామా ఉగ్రదాడి సూత్రధారి హతం

### ఆక్రమిత కాశ్మీర్‌లో దుండగుల చేతిలో హతం

న్యూఢిల్లీ,మే21 : 2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో అతడు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు మరణించారు .పుల్వామా దాడికి పాకిస్థాన్‌కు చెందిన జైష్–ఎ–మహ్మద్ ఉగ్రసంస్థ బాధ్యత వహించింది. జైష్–ఎ–మహ్మద్ సంస్థకు అనుబంధంగా పని చేసిన హమ్జా బుర్హాన్ పుల్వామా దాడి ప్రణాళికలో కీలక పాత్ర పోషించాడని భారత దర్యాప్తు సంస్థలు అనుమానించాయి. తాజాగా అతడు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హతమవడం సంచలనంగా మారింది . ఇటీవల పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా గుర్తు తెలియని వ్యక్తుల దాడుల్లో హతమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. గతంలో పఠాన్‌కోట్, సంజ్వాన్, కాందహార్ హైజాక్ వంటి ఘటనలతో సంబంధం ఉన్న పలువురు ఉగ్రవాదులు కూడా ఇదే తరహాలో మృతి చెందారు. కాగా, హమ్జా బుర్హాన్ హత్య వెనుక ఎవరు ఉన్నారో కనిపెట్టేందుకు స్థానిక అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# ఢిల్లీలో ఎండల తీవ్రత

## వడదెబ్బకు బెంగాల్ విద్యార్థి మృతి

న్యూఢిల్లీ,మే21 : దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలను మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వడదెబ్బ కారణంగా ప్రాణాలు సైతం పోతున్నాయి. ఢిల్లీలో ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ యువకుడు వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 24 ఏళ్ల ఓ విద్యార్థి ఢిల్లీలో చదువుకుంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం అతడు వడదెబ్బకు గురై కుప్పకూలాడు. స్థానికులు అతడిని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు బాధితుడి శరీర ఉష్ణోగ్రత 105 డిగ్రీల ఫారెన్ హీట్ ఉన్నట్లు గుర్తించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, డాక్టర్ల ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఎండాకాలం మొదలైన తర్వాత ఢిల్లీలో చోటుచేసుకున్న మొదటి వడదెబ్బ మరణం ఇదే కావటం గమనార్హం. ఈ విషయాన్ని వైద్యాధికారులు స్వయంగా వెల్లడించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మధ్యాహ్నం వేళ అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

### నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు


న్యూఢిల్లీ : అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

# సంపాదకీయం

## రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# పాక్‌లోనే పహల్గాం దాడికి పథకం



## ఎన్ఐఏ ఛార్జిషీట్‌లో సంచలన విషయాలు

న్యూఢిల్లీ,మే21 : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఉగ్రదాడికి సంబంధించి.. వ్యూహ రచన, పథకం అమలు అంతా పాకిస్థాన్ కేంద్రంగానే సాగిందనేందుకు బలమైన సాక్ష్యాలతో ఎన్ఐఏ బహిర్గతం చేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ఈ దాడికి తామే బాధ్యులమంటూ లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ దాడికి వ్యూహ రచన నుంచి టీఆర్ఎఫ్ చేసిన ఈ ప్రకటన వరకు అంతా పాకిస్థాన్‌లోనే జరిగిందని వివరించింది. అందుకు సంబంధించిన ఫోన్ కాల్స్, ఐపీ అడ్రాస్ తదితర అంశాలను ఈ ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ పొందుపరిచింది. ఈ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఫైజల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్ఘానీల ఐపీ అడ్రస్, ఫోన్ నెంబర్లతోపాటు ఇతర ఆధారాలన్నీ పాక్‌లోని ఈ దాడి వెనుక సూత్రధారులతో వీరికి సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. సైనిక బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'లో ఈ ముగ్గురు ఉగ్రదాలను కాల్చి చంపాయి. వారి నుంచి మొబైళ్లు స్వాధీనం చేసుకున్నాయి. అవి పాక్‌లోనే కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ మొబైల్ ఫోన్లు.. లాహోర్, కరాచీలో కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. 2025, ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలోకి ఉగ్రవాదులు ప్రవేశించి.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం 25 మంది మరణించారు. ఈ కాల్పుల ఘటనకు తామే బాధ్యులమని లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. అది కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. దీనిపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గింది. ఈ టీఆర్ఎఫ్ ప్రకటనపై కూడా ఎన్ఐఏ విచారణ జరిపింది. ఇవి కూడా పాకిస్థాన్ నుంచే వచ్చాయని వివరించింది. ఉగ్రదాడికి టీఆర్ఎఫ్‌కు చెందిన ఉగ్రవాది సైపుల్లా అలియాస్ సాదిజ్ జాట్ కీలక సూత్రధారి అని ఎన్ఐఏ స్పష్టం చేసింది. అతడి ఆదేశాల మేరకే తీవ్రవాదులు బైసరన్ లోయలో రెక్కి నిర్వహించారని తన ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ వెల్లడించింది. ఈ దాడి జరిగిన రోజు.. ఆ తీవ్రవాదులతో సైపుల్లా నిరంతరం చర్చలు జరిపినట్లు గుర్తించామని ఎన్ఐఏ తెలిపింది. అంతేకాకుండా ఈ దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలనే అంశాన్ని కూడా ఉగ్రవాదులకి సైపుల్లా వివరించినట్లు ఎన్ఐఏ తెలిపింది. అంశాలన్నీ ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని పాక్ స్పష్టం చేసింది. భారత్ తమపై కావాలని ఆరోపణలు చేస్తుందంటూ ప్రపంచానికి పాక్ చాటే ప్రయత్నం చేసింది. కానీ అంత మందిని పొట్టనపెట్టుకున్న ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయం ఉందని ఎన్ఐఏ తన దర్యాప్తులో నిగ్గు తేల్చింది.

# తిరుమలలో పెరిగిన రద్దీ

### వేసవి సెలవులతో భక్తుల రాక

### దర్శనానికి 24గంటలకు పైగా సమయం

తిరుమల,మే21 : వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్ రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు. తితిదే యంత్రాంగం సమన్వయంతో భక్తులకు దర్శనం కల్పించేందుకు 24 గంటలూ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్ అధికారులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో అధికారులు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడం లేదు.

# ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

### భారీగా పెరిగిన సైనిక వ్యయం

### సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

వాషింగ్టన్,మే21 : ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది.ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్స్ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## చంద్రగిరి మండలంలో అర్ధరాత్రి ఏనుగుల బీభత్సం

తిరుపతి,మే21 : తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం రంగంపేట దగ్గర నాగపట్ల ప్రాంతం, రాగిమానుగుంటలో ఏనుగుల గుంపు బుధవారం రాత్రి బీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి మామిడి తోటలోకి వచ్చిన ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేసాయి. ఏనుగుల గుంపు గ్రామ పరిసరాల్లోకి చొరబడి, అర్ధరాత్రి ఏనుగులు పంట పొలాల్లో భీకర శబ్దాలతో గీంకరిస్తుండగా, గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైతుల మామిడి తోట, ఫెన్సింగ్ కూసాలు, నీటి పైపులను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయి. మూడు రోజులుగా నాగపట్లలోనే గజరాజులు చేరినట్లు రైతులు అనుమానిస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు.

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

### అధికారులతో గవ్నర్ మల్హోత్రా మంతనాలు


ముంబయి,మే21 : రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

## విశాఖలో మూడు కీలక ప్రాజెక్టులు

విశాఖపట్టణం,మే21 : విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపి శ్రీ భరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జివిఎంసి ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు వివరించారు.రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్‌లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటి సరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

## కష్టే ఫలి అన్నదే ఆదర్శ సూత్రం !

తిరుమల : సోమరితనం మనిషిని మరింత నాశనం చేస్తుంది.ఎదుటి వారిని చూసి ఏడవడం కాదు. ఆ విధంగా పైకి ఎదగడానికి కష్టపడి పని చేయాలి. అటువంటి ఆలోచన మనసులో బలంగా ఉండాలి..మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అంతే తప్ప కష్టపడడానికి సిగ్గు పడితేజీవితం నాశనం అవుతుంది. సోమరితనం మనిషిని మరింత చెడ్డ వ్యక్తిగా మారుస్తుంది... జీవితంలో గొప్ప వ్యక్తిగా ఎదగడానికి కృషి చేయాలి. అలాగే సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు.



ఆధ్యాత్మికం

# పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి: సీపీ గౌష్ ఆలం

● శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం ● రాత్రి, పగలు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి





**బ్యూరో చీఫ్(ది క్రైమ్ న్యూస్):** జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో సీపీ గౌష్ ఆలం అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ పెండింగ్ కేసుల సమీక్ష 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల స్థితిగతులను సమీక్షించారు. ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. నగరంలో 'విజిబుల్ పోలీసింగ్' స్పష్టంగా కనిపించాలని, రాత్రి పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, వారి ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీలలో సరైన గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లు సరిచూసుకున్న తర్వాతే గదులు అద్దెకు ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల జరిగిన నేపాలీ ముఠాల ఘటనలను దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న 1000 మందికి పైగా ఉన్న నేపాలీల వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. బ్యాంకులు, జ్యువలరీ వ్యాపార సంస్థల్లో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి, భద్రతా ప్రమాణాలపై తగు సూచనలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై 'నాఖాబందీ' కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా గ్రామాలు, వార్డులను సందర్శించి ప్రజలతో మమేకం కావాలని, సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మహిళా పోలీస్ సిబ్బందికి 'బ్లూ కోల్ట్స్' విధులను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని పశువుల అక్రమ రవాణా జరగకుండా చూడాలని, ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, ఇదివరకే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, వాటి జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.?ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి, మాధవి, సతీష్, ప్రతాప్ లతోపాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి....

● పనిముట్లు అందించాలని ప్రభుత్వానికి నారి ఐలయ్య విజ్ఞప్తి



**నల్గొండ ప్రతినిధి మే 21 (ది క్రైమ్ న్యూస్):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వమే పనిముట్లు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నార్కమ్మగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. గతంలో ప్రభుత్వమే వంద శాతం నిధులు కేటాయించి కూలీలకు తట్టా, పారా, గడ్డపార వంటి పనిముట్లు అందించేదని, ప్రస్తుతం అవేవీ ఇవ్వకుండా పని చేయించడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై భారాలు మోపుతూ కూలీలను ఈ పథకానికి దూరం చేసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని విమర్శించారు. రోజుకు రెండు పూటలా ఫోటోలు తీసే విధానంతో కూలీలు నష్టపోతున్నారని, వెంటనే ఆ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. వీబీజీ రామ్ జీ స్కీమ్‌ను ఉపసంహరించుకుని పాత విధానంలోనే ఉపాధి హామీ పనులను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

అలాగే కనీస వేతనం అమలు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మంచికంటి రుక్మిణమ్మ, కార్యదర్శిగా మాతంగి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా పాకాల అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడిగా రావుల శ్రీను, కోశాధికారిగా చేయవండి మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, నల్లబోతు సోమయ్య, ఎక్కలూరి గోవర్ధన్ రెడ్డి, మన్నె ముత్తమ్మ, కోట రాజు, వడ్డే కొండలు, పోలే చిరంజీవి, గడ్డం రామకృష్ణారెడ్డి, మందటి శ్రీనివాస్ రెడ్డి, కాసిరెడ్డి కోటమ్మ, పాకాల సైదులు, నీరుడు కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్లో పెన్షన్ అప్ గ్రేడ్ ను సద్వినియోగం చేసుకోవాలి: కార్పొరేటర్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్





**కరీంనగర్ టౌన్, మే21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 49 డివిజన్ ప్రజలకు సంబదించిన పెన్షన్స్ అప్గ్రేడ్ కార్యక్రమాన్ని గురువారం రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్ మాట్లాడుతూ పెన్షన్ అప్గ్రేడ్ కార్యక్రమం జూన్ 15 వరకు కొనసాగుతుందని, డివిజన్ లో పెన్షన్ తీసుకుంటున్నారో వారందరూ తప్పకుండా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకుని వార్డ్ ఆఫీసర్ ,సంబధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి 12:00 వరకు పెన్షన్ అప్గ్రేడ్ చేయించుకోవచ్చని తెలిపారు. పెన్షన్ అప్ గ్రేడ్ టీం కార్పొరేటర్ కార్యాలయం, సనాతన దర్మం సేవా సమితి లో అందుబాటులో ఉంటారని తెలిపారు.. గురువారం రోజున దాదాపు గా 100 మంది వరకు పెన్షన్ లను వార్డు ఆఫీసర్ మండే శిరీష అప్డేట్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబు సుధాకర్ రెడ్డి, గాధగోని రమేష్, ఉమారాణి, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## క్వారీ యాజమాన్యాన్ని బెదిరించి రూ.1 కోటి డిమాండ్.. పలువురిపై కేసు నమోదు




**పటాన్‌చెరు, మే 21(ది క్రైమ్ న్యూస్ ):** గడ్డపోతారం మున్సిపాలిటీ,ఖాజీపల్లి గ్రామ పరిధిలో ఉన్న బిల్డ్‌మేట్ మెటల్ అండ్ సాండ్ ఇండస్ట్రీస్ క్వారీలోకి కొంతమంది అక్రమంగా ప్రవేశించి అక్కడ పనిచేస్తున్న కార్మికులను బెదిరించిన ఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బొల్లారం పోలీసుల వివరాల ప్రకారం.. ఖాజీపల్లి గ్రామానికి చెందిన అరికెల సురేష్, అరికెల మహేష్, కుమ్మరి జితేందర్, రమేశ్‌తో పాటు మరికొందరు కలిసి క్వారీలోకి వెళ్లి అక్కడ పనిచేస్తున్న వారిని తిట్టి, చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు.అంతేకాకుండా క్వారీలో పనిచేస్తున్న క్రషర్ మిషన్లను బంద్ చేయించినట్లు తెలిసింది. అదే కాకుండా క్వారీ యజమానికి ఫోన్ చేసి, "తాము ఇటీవల ఎన్నికైన నాయకులమని, తమ అందరికీ రూ.1 కోటి ఇవ్వకపోతే క్వారీ మూసివేయిస్తామని" బెదిరించినట్లు వెంకట ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొల్లారం పోలీసులు పరిశ్రమలు, క్వారీలు, క్రషర్ యాజమాన్యాలకు హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా ఇటువంటి బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## టీఆర్ఎస్ జెండా పండుగకు పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియామకం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "జెండా పండుగ" కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల వరకు రాష్ట్రంలోని 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ నున్నాయి. కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా, నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రత్యేక దృష్టి సారించారు. పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు సలేంద్ర కొమురయ్య యాదవ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేసి, ఉద్యమకారులు, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సలేంద్ర కొమురయ్య యాదవ్ స్పష్టం చేశారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఓపెన్ జిమ్





**బ్యూరో చీఫ్ (ది క్రైమ్ న్యూస్):** వాతావరణంలో మార్పులు రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేసినట్టు కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ చెప్పారు. గురువారం నగరంలోని 24వ డివిజన్‌లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన ఫిట్ ఇండియా నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో ఓపెన్ జిమ్ లను నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగర ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేందుకు ఇలాంటి సౌకర్యాలను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం వేళల్లో వాకింగ్‌కు వచ్చే ప్రజలు, మహిళలు, యువత ఈ ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఓపెన్ జిమ్‌ల ద్వారా ప్రజలు ఉచితంగా వ్యాయామ సదుపాయాలను వినియోగించుకోవచ్చని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బండ రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు, వాకర్స్, డివిజన్ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన నాగవరపాడు సర్పంచ్




**మధిర ప్రతినిధి మే 21 (ది క్రైమ్ న్యూస్):** మధిర మండల పరిధిలో ని నాగవరపాడు గ్రామంలో గత కొంతకాలంగా లో వోల్టేజ్ జీ తో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వేసవిలో ఉపశమనం లభించింది విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో సర్పంచ్ భీమనబోయిన ఈశ్వరమ్మ విజ్ఞప్తి మేరకు 11 కెవి ట్రాన్స్ఫార్మర్ అమర్చిలో వోల్టేజి సమస్యకు చెక్ పెట్టారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గురువారం నాడు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.....



**మధిర ప్రతినిధి మే 21 (ది క్రైమ్ న్యూస్):** మధిర పట్టణంలో రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు లబ్దిదారులకు మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసుతో చెక్కుల మంజూరు, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా మంజూరైన 60,000 రూపాయల, ఆర్థిక సహాయాన్ని చెక్కులు పంపిణి చేసిన, కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో రూ. 60,000 విలువైన 1 చెక్కునులి లబ్ధిదారు కలక జ్యోతి-రూ 60,000/ మహాదేవపురంకి అందజేశారు. ఈ సందర్బంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్ల పూడి అప్పారావు, మధిర మండల నాయకులు ఆవుల గురు బ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మళ్లీ 11 కెవి కరెంట్ పోల్ ఏర్పాటు

**ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కోసం అధికారులపై రాజకీయ ఒత్తిడి...**

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని గ్రామస్తుల ఆగ్రహం..**

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇటీవల తొలగించిన 11 కెవి కరెంట్ పోల్‌ను ఈ రోజు అనగా 21/05/2026 నాడు మళ్లీ ఏర్పాటు చేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. విద్యార్థుల భద్రతకు ముప్పుగా ఉందని గతంలో స్థానికులు, తల్లిదండ్రులు, అభ్యంతరం వ్యక్తం చేయడంతో అధికారులు హుటాహుటిన పోల్ తొలగించిన విషయం తెలిసిందే. అయితే మళ్లీ అదే ప్రదేశంలో పోల్ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏ ఇ గారిని వివరణ కోరగా, తనపై ఏ డి గారి ఒత్తిడి ఉందని, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒక్క నియోజకవర్గం స్థాయి నాయకుడి నుంచి ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఏ ఇ తెలిపినారు. ప్రజలకి అండగా నిలవాల్సిన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన ప్రజా ప్రతినిధి ఇలా ఒక్క వర్గానికి లబ్ధి చేకూర్చేలా చూడడం తీవ్ర చర్చకి దారి తీస్తుంది. గ్రామంలో ఉన్న ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఈ పోల్ ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఫంక్షన్ హాల్‌కు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో, ముందుగా కరెంట్ పోల్ ఏర్పాటు చేసి తరువాత రహదారి విస్తరణ చేయాలనే ఆలోచనతో ఈ చర్యలు జరుగుతున్నాయని గ్రామంలో చర్చ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా వెంటనే పోల్ తొలగించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం!

● బూత్ స్థాయి నుంచే పార్టీ నిర్మాణం ● గడపగడపకూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ● కోయంబత్తూరు వేదికగా బీజేపీ కీలక సమీక్ష ● నేతలకు బీఎల్ సంతోష్, పొంగులేటి సుధాకర్ రెడ్డి దిశానిర్దేశం



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** తమిళనాడులో ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినప్పుడే ప్రజల గుండెల్లో పార్టీకి సుస్థిర స్థానం దక్కుతుందని జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) ఆదరణీయ బీఎల్ సంతోష్, బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాన్యుడి గడపకు చేర్చుతూ, ప్రతి పోలింగ్ బూత్ కేంద్రంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి అంటూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. గురువారం కోయంబత్తూరులోని బీజేపీ జిల్లా కార్యాలయం వేదికగా జరిగిన అత్యున్నత స్థాయి కీలక సమీక్షా సమావేశంలో వారు భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బీఎల్ సంతోష్ మాట్లాడుతూ.. నాయకులు కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా నేరుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతూ, సామాన్యులకు అండగా నిలవడమే పార్టీ తక్షణ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకం అయినప్పుడే తమిళనాట భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజల్లో అమితమైన విశ్వాసం కలుగుతుందని, ఆ దిశగా ప్రతి ఒక్క నాయకుడు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని ఆయన ఉద్బోధించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లోతుగా విశ్లేషించారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ఆయన కీలక సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ కమిటీలను మరింత చురుకుగా మార్చాలని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పునాదులు బలంగా ఉన్నప్పుడే రాజకీయంగా మంచి ఫలితాలు సాధించగలమని, బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పొంగులేటి స్పష్టం చేశారు. ఒక నది ప్రవాహంలా సాగిన ఈ సమీక్షా సమావేశంలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జి అరవింద్ మీనన్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, ఉదకమండలం (ఊటీ) నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే భోజరాజన్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, యువత, మహిళలను పెద్ద ఎత్తున పార్టీలోకి ఆకర్షించేలా సరికొత్త ప్రణాళికలతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని నేతలు ఈ సమావేశం ద్వారా ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ప్రజా ఉద్యమాల నిర్మాణమే సుందరయ్యకు నివాళి



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా ఉద్యమాలను నిర్వహించి పార్టీ శ్రేణులు ప్రజల సమస్య ల పరిష్కారం కృషి చేయడమే పుచ్చలపల్లి సుందరయ్య కు నివాళి అని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు వై .విక్రం, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాస రావు పేర్కొన్నారు. దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతి సభ పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళ వారం స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సభకు వారు అతిథులు గా హాజరై మాట్లాడుతూ ప్రజాప్రతినిదిగా ఎన్నికైన తరువాత ఆస్తులను కూడబెట్టే సమాజంలో ఎంపీ గా, ఎం ఎల్ ఏ గా పనిచేసినా తన ఆస్తుల ను పేద ప్రజలకు పంచిన వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. ఆయన నుంచి పోరాటాలే కాకుండా చైతన్యం కూడా నేర్చుకోవాలి అని అన్నారు. సుందరయ్య స్ఫూర్తి తో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ తో పాటు నిత్యావసరాలు పెంచి సామాన్య ప్రజల పై భారాలు మోపుతుందని ఆరోపించారు. కష్టాలు లేని సమాజం కోసం బిజెపి పై పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను ప్రవేట్ పరం చేస్తూ వాటిని బడా పెట్టుబడి దారులకు దేశాన్ని దోచి పెడుతుందని ఆరోపించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కొత్త పెన్షన్లు ఇవ్వకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని మండిపడ్డారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితాంతం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల జీవితాల బాగు కోసం కృషి చేశారని ఆయన కొనియాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జీవించినప్పటికీ ఆ వ్యవస్థ లక్షణాలన్నింటినీ వదులుకొని సామాన్య మానవునిగా ప్రజల కోసం జీవితాంతం జీవించారని తెలిపారు. ఆడంబరాలకు దూరంగా, ఆదర్శాలకు దగ్గరగా తాను నమ్మిన కమ్యూనిస్టు ఆశయం కోసం ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా వాటని సమర్థవంతంగా ఎదుర్కొంటూ మహోన్నత ప్రజా నేతగా ఎదిగారని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను చేయడంలో, విప్లవ నైతికతను రోజువారి జీవితంలో ఆచరించడంలో ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. సుందరయ్య సంఘసంస్కర్తగా తన జీవితాన్ని ప్రారంభించి మహోన్నత సామాజిక విప్లవకారణంగా మారారని కొనియాడారు. కష్టాలు కన్నీళ్లు లేని ఒక సామాజిక వ్యవస్థ ఉందని అది సోషలిజం అని ఆయన బలంగా నమ్మారని తెలిపారు. సోషలిస్టు వ్యవస్థను భారతదేశంలో నిర్మించడానికి ఉన్న అవకాశాలను, భౌతిక పరిస్థితులను సుందరయ్య అంచనా వేసి సరియైన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(యం)ను నిర్మించడంలో ఆయన కృషి ఎనలేనిదని తెలిపారు. సుందరయ్య ప్రదర్శించిన విప్లవ నైతికతను, ఆదర్శాలను పునికి పుచ్చుకొని, ఆయన అందించిన కర్తవ్యాలను బాధ్యతగా ఎంచుకొని సామాజిక మార్పు కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే సుందరయ్యకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. తొలుత పార్టీ పతాకాన్ని మాజీ కార్పొరేటర్ యల్లం పల్లి వెంకట్రావు ఎగురవేయగా, సుందరయ్య చిత్రప టానికినికి విక్రం, యర్రా శ్రీనివాసరావు లు పూలమాల వేసి నివాళు అర్పించారు. అనంతరం ఇటీవల పదవీ కాలం ముగిసిన మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస రావు, పత్తి పాక నాగ సులోచన, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. కె సైదులు, యర్రా మల్లిఖార్జున్, ఎస్. కె.ఇమామ్, యర్రా రంజిత్, పోతురాజు జార్జి, పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్యా, డివిజన్ కమిటీ సభ్యులు బజ్జురి రమణా రెడ్డి, ఎస్. కె హామీనా, బండారు సునీత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ప్రాణదాతగా నిలిచిన యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్



సుల్తానాబాద్, మే 21(ది క్రైమ్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక యువకుడికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు సుల్తానాబాద్ గాంధీనగర్‌కు చెందిన యువకుడు, యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్. వివరాల్లోకి వెళ్తే.. అఖిల్ (22) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయమైంది. అధిక రక్తస్రావం కావడంతో అతడిని అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని అర్కిడ్ హాస్పిటల్‌కు తరలించారు. పేషెంట్‌కు అత్యవసరంగా 'ఏబీ నెగెటివ్' రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. దీంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ, కరీంనగర్‌కు చెందిన రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్‌ని సంప్రదించారు. కుమార్ వెంటనే స్పందించి ఈ విషయాన్ని యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ కు తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే నిశాంత్ కరీంనగర్ బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని, రీప్లేస్మెంట్ కింద తన 'బి పాజిటివ్' రక్తాన్ని అందించారు. నిశాంత్ ఇలా రక్తదానం చేయడం ఇది 18వ సారి కావడం విశేషం. సమయానికి స్పందించి యువకుడి ప్రాణాలను కాపాడిన నిశాంత్‌ను యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజు కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుపై ప్రయాణించే వారు చాలా జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నిర్లక్ష్యం వహిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు అఖిల్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. "రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి" అని ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపునిచ్చారు.

## సుల్తానాబాద్ వైశ్య భవనంలో కిషోర బాలికలకు వైద్య పరీక్షలు

ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా వైద్య ఢ ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్





**సుల్తానాబాద్, మే 21(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక వైశ్య భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజున 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలకు మెప్మా, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిబిరంలో బాలికలకు స్క్రీనింగ్ టెస్టులు, బ్లడ్ టెస్టులు చేసి, రక్తహీనత (ఎనీమియా) నివారణపై అవగాహన కల్పించారు. అలాగే షుగర్, బీపీ, హైట్, వేయిట్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్.పి.వి వ్యాక్సిన్ ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధా కృష్ణ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎ డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సింధూజ, మున్సిపల్ కమిషనర్ రమేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, సి ఓ, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**మధిర ప్రతినిధి మే 21 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో రాజీవ్ గాంధీ సెంటర్ నందు గురువారం నాడు భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధి 35వ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష-వెంకటరవి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ మిర్యాల రమణగుప్త ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో కృషి చేసిన మహానేత రాజీవ్ గాంధీ గారు భారత దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. అలాంటి మహానేత సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. మహా నేత రాజీవ్ గాంధీ ఆశయాలను సేవలను బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారథ్యంలో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరువీధుల రమేష్, జాన్ బాబు,గడ్డంకృష్ణ, కుటుంబరావు, దోర్నాలశ్రీను, మార్కు, కోట శీను, గోవర్ధన్, శ్రీను, దోర్నాల సాయికుమార్, విజయ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

**- మేయర్ కొలగాని శ్రీనివాస్ - సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల ప్రారంభం**





**బ్యూరో చీఫ్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం నగరంలోని సరస్వతి నగర్‌లో మున్సిపల్ నిధులతో రూ.30 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సరస్వతి నగర్ ప్రాంత అభివృద్ధికి నగర పాలక సంస్థ కట్టుబడి ఉందని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీల్లో వర్షాకాలంలో నీటి నిల్వలు, రహదారి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో అవసరమైన పనులను ప్రాధాన్యత ఆధారంగా చేపడుతున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మేయర్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భారీ అపర్ణ జితేందర్, సాదినేని లావణ్య, మునిందర్, భాస్కర్ నాయక్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేదు

# లబ్ధిదారుల్లో ఆందోళన..



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడత అమలు తర్వాత, రెండో విడతపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. పేదలకు సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం, ప్రారంభ దశలో ఆశాజనకంగా కనిపించినప్పటికీ, రెండో విడత ఆలస్యం ప్రజల్లో అనేక సందేహాలకు దారి తీస్తోంది. మొదటి విడతలో ఎంపికైన వారికి ఇళ్ల నిర్మాణానికి సంబంధించి కొంతమేర సహాయం అందించిన ప్రభుత్వం, తదుపరి విడతకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఇప్పటికే అర్హుల జాబితాలో ఉన్నామని భావించిన అనేక మంది పేద కుటుంబాలు, ఎప్పుడు తమకు అవకాశం వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. స్థానిక ప్రజలు, "ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఎప్పుడు వస్తుంది?" అనే ప్రశ్నను అధికారులను అడుగుతున్నా, సరైన సమాధానం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు లబ్ధిదారులు అప్పులు తీసుకుని ఇళ్ల నిర్మాణం ప్రారంభించి మధ్యలోనే ఆగిపోయిన పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం త్వరితగతిన రెండో విడతపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, అర్హులైన వారికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పేదల గృహ స్వప్నం మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## ● రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన ● తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి





**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం–కోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. **త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..** రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని దర్శించుకున్న ఆలయ ఫౌండేషన్ సిఈఓ





**మానకొండూర్, మే21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలోని రంగనాయకుల గుట్టపై ఉన్న పురాతన శివాలయాన్ని ఆలయ ఫౌండేషన్ సిఈఓ రమేష్ దర్శించుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి కేంద్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించబడ్డ సందర్భంగా ఈనెల చివరిలో గ్రామాన్ని సందర్శించనున్న నేపద్యంలో సిఈఓ రమేష్ గ్రామంలోని పలువురు నేతలను కలిసి ఫౌండేషన్ ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రణాళికను తయారు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవలకుగాను ఆలయ నిర్వాహకులు జిల్లెల యాదగిరి, అశ్విన్ తేజ, తమ్మిశెట్టి రాజేష్, పోటు రజిని కుమార్ రెడ్డి, సుదగోని రవి తదితరులు సిఈఓ రమేష్ ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

## ● బక్రీద్ నేపథ్యంలో బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను అర్ధరాత్రి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పండుగల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అక్రమ రవాణా, నిషేధిత వస్తువుల తరలింపు, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద అంశాలపై సమాచారం అందించాలని కోరారు.

# ఎరువులు, పెట్రోలు, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెంపు వల్ల ఈ దేశంలో ఉన్నటువంటి కార్మికులు కర్షకులు ప్రజలపై కోట్లాది రూపాయలు భారం పడి దివాలా తీసే పరిస్థితి వస్తుందన్నారు. కేంద్రం గత 12 సంవత్సరాలలో కార్పొరేట్ల అనుకూల విధానాలు అవలంబిస్తూ ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. భారతదేశ మిత్ర దేశమైన ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా వేస్తున్న అప్రజా స్వామికదాడిని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ అధినేత మోడీ గారు ఖండించపోవటం శోచనీయ మన్నారు. పంటలకు మద్దతు ధర రూపాయలలో పెంచి ఎరువుల ధరలువందలో పెంచి. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించిందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని పేపర్ లీకు జేసి 23లక్షల దిమంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటు దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుగు కండిషన్‌లు లేకుండా మొక్కజొన్న, వరిని కొనుగోలు చేయాలన్నారు. ఒకపక్క వర్షాలకు రైతులు టెన్షన్‌కి గురై మధ్య దళారీలకు సగం రేట్ కి అమ్ముతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ వెంకన్న, కే సురేష్, చెరుకుపల్లి వీరయ్య, బుర్ర సైదులు, బత్తుల ఉప్పలయ్య, నిమ్మల వెంకన్న, దాట్ల వీరస్వామి, పోకల వెంకన్న, ఆర్ సంజీవరావు, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కే కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మ్యూల్ అకౌంట్ సరఫరాదారు అరెస్ట్...

## సైబర్ మోసాల గుట్టు రట్టు చేసిన సైబరాబాద్ పోలీసులు



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబర్ క్రైమ్ పోలీసులు, ఎస్‌వోటీ సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో సైబర్ మోసాలకు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ గేమింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగ మోసాలు తదితర ఆర్థిక నేరాలకు ఈ అకౌంట్లను వినియోగిస్తూ అమాయక ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నట్లు విచారణలో వెల్లడైంది. అరెస్ట్ అయిన నిందితుడు దిలీప్ సింగ్(27) రాపిడో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ జీడిమెట్ల అపూరూప కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇతని స్వస్థలం రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లా. నిందితుడిని మే 21 ఉదయం 4 గంటలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 2024లో ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనల ద్వారా “జోర్డాన్”, “పింటూ భయ్యా” అనే వ్యక్తులతో పరిచయం ఏర్పడింది. వాట్సాప్ అంతర్జాతీయ నంబర్ల ద్వారా సంప్రదించిన వారు సేవింగ్స్ అకౌంట్‌కు రూ.25 వేల, కరెంట్ అకౌంట్‌కు రూ.50 వేల కమిషన్ ఇస్తామని ఆశ చూపించారు. ఈ అకౌంట్లు సైబర్ నేరాలకు వినియోగిస్తారని తెలిసినా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో దిలీప్ సింగ్ అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. తరువాత తనకు చెందినవి మాత్రమే కాకుండా ఇతరుల బ్యాంక్ అకౌంట్లను కూడా సేకరించి, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు, పాస్‌బుక్స్, చెక్‌బుక్స్, ఇతర బ్యాంకింగ్ పత్రాలను సైబర్ నేరగాళ్లకు కమిషన్ కోసం అందజేసినట్లు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.02 లక్షల నగదు, మూడు మొబైల్ ఫోన్లు, 12 డెబిట్ కార్డులు, ఒక క్రెడిట్ కార్డు, మూడు బ్యాంక్ పాస్‌బుక్స్, ఏడు చెక్‌బుక్స్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు కొరియర్ చేసిన 33 బ్యాంక్ పాస్‌బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో కొంతమంది బ్యాంక్ ఉద్యోగులు కూడా నిందితులతో కుమ్మక్కై అకౌంట్లు తెరవడంలో సహకరించినట్లు ప్రాథమికంగా బయటపడిందని, ఆ కోణంలో మరింత లోతుగా విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. డబ్బు ఆశతో ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంక్ అకౌంట్లు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, సిమ్ కార్డులు లేదా కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే “ఈజీ మనీ”, “కమిషన్ అకౌంట్స్” వంటి ప్రకటనలను నమ్మొద్దని హెచ్చరించారు. మ్యూల్ అకౌంట్లలో పాల్గొంటే బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ కావడం, అరెస్టులు, చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, డెలివరీ బాయ్స్, గిగ్ వర్కర్లు సోషల్ మీడియా ద్వారా వచ్చే కమిషన్ ఆఫర్లకు మోసపోవద్దని సూచించారు. అనుమానాస్పద సైబర్ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సైబరాబాద్ పోలీసులు కోరారు. ఈ వివరాలను సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయిమనోహర్, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్ వెల్లడించారు.

# ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్‌లో కొత్తగూడెం నాయకులకు చోటు









**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** గురువారం ఉదయం పూరీలో ఘనంగా ప్రారంభమైన 14వ ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎం డబ్ల్యు ఎఫ్) మహాసభ రెండో రోజు సమావేశాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. దేశంలోని వివిధ గనుల ప్రాంతాల నుండి హాజరైన కార్మిక ప్రతినిధులు, నాయకులు కార్మిక సమస్యలు, గనుల రంగ అభివృద్ధి, కార్మిక హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ మహాసభలో ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎం డబ్ల్యు ఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసిరెడ్డి సీతారామయ్య, జాయింట్ సెక్రటరీగా కొరిమి రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. అలాగే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వంగ వెంకట్, జి. వీరస్వామి ఎన్నిక కావడం పట్ల సభలో పాల్గొన్న ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, గనుల కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, కార్మిక హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్మికుల ఐక్యతే ఉద్యమాలకు బలమని పేర్కొంటూ, భవిష్యత్‌లో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ మహాసభ కార్మిక ఉద్యమాలకు కొత్త దిశానిర్దేశం చేస్తూ, దేశవ్యాప్తంగా గనుల కార్మికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.

# యువ రాజకీయాలకు నవ మార్గదర్శి రాజీవ్ గాంధీ : జగదీశ్వర్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యువ రాజకీయాలకు నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మదీనాగూడ డివిజన్ హుడా కేఫ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఐటీ, టెలికాం రంగాలకు పునాదులు వేసి భారతదేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, కంప్యూటరైజేషన్, మహిళా సాధికారత, విద్యా సంస్కరణలు వంటి అనేక కీలక నిర్ణయాలతో దేశంలో పరివర్తనాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తుచేశారు. 1984లో ఇందిరా గాంధీ హత్య అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించి దేశానికి సేవలందించిన మహానేతగా రాజీవ్ గాంధీ నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అలీ, బాష్పాక యాదగిరి, నగేష్ నాయక్, నాయకులు నాగేశ్వర్ రావు, శేఖర్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు, ప్రభాకర్ రెడ్డి, కనకమామిడి నరేందర్ గౌడ్, రాములు గౌడ్, నర్సింహ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, మిరియాల ప్రీతం, రాజేష్, శివ కుమార్, విష్ణు, పద్మ రావు, సౌందర్య రాజన్, నర్సింగ్ రావు, వెంకట్ రెడ్డి, సాదిక్, జావేద్, రామచందర్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, గోపాల్ నాయక్, శంకర్ గౌడ్, చిన్న, కార్తీక్ గౌడ్, రిజ్వాన్, అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత, జయ, శాంత తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పంట పండించిన రైతును దోచుకుంటున్నారు...

**● వరి, మొక్కజొన్న కొనుగోళ్లు, అధిక తూకాలు, గ్రేడింగ్ అక్రమాలు ● మట్టి-ఇసుక దందాలపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వరి, మొక్కజొన్న రైతుల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్‌లో జరుగుతున్న అక్రమాలు, బార్దాన్ కొరత, మట్టి--ఇసుక దందాలు, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి వంటి అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులు "ఆరుగాలం కష్టపడి" పండించిన పంటను నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి "రాత్రి పగలు అనకుండా అక్కడే తింటూ, అక్కడే పడుకుంటూ" కాపలా కాస్తున్న పరిస్థితిని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. "వర్షం వస్తే ఒక్కో రైతు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి" అంటూ రైతుల మానసిక పరిస్థితిని ఆయన భావోద్వేగంగా వివరించారు. అధిక తూకాల వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మరియు గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద తిరుగుతూ "40 కిలోల 650 గ్రాముల కంటే ఒక్క గ్రాము కూడా ఎక్కువ తూకం వేయనివ్వం" అని చెప్పిన ప్రజాప్రతినిధులే ఇప్పుడు అదే కేంద్రాల్లో 41 కిలోల నుంచి 42 కిలోల వరకు తూకం వేయిస్తున్నారని ఆరోపించారు. "40.650 కంటే ఎక్కువ జోకితే దొంగతనమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల నుంచి అదనంగా తీసుకుంటున్న ప్రతి కిలో వెనుక రైస్ మిల్లర్లు, కొందరు నాయకులు ఉన్నారని ఆరోపిస్తూ, "ఈ దొంగతనం వెనకాల మీరందరూ ఉన్నారు" అని నేరుగా విమర్శించారు. ప్రతి సంచిపై తరుగు పేరిట మరో అర కిలో నుంచి ఒక కిలో వరకు తగ్గిస్తున్నారని, మొత్తం మీద ప్రతి క్వింటాల్‌కు రైతు 4 నుంచి 5 కిలోల వరకు నష్టపోతున్నాడని అన్నారు.ధాన్యం గ్రేడింగ్ అంశాన్ని ప్రస్తావిస్తూ, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సూపర్ ఫైన్, ఫైన్ రకాల ధాన్యాన్ని గ్రేడ్-1గా గుర్తించి ప్రతి క్వింటాల్‌కు అదనంగా ?20 రైతులకు అందేలా చేశామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అన్ని రకాల ధాన్యాన్ని "కామన్ రకం" కింద చూపిస్తూ రైతులకు రావాల్సిన అదనపు డబ్బును కట్ చేస్తున్నారని ఆరోపించారు. "దాదాపు లక్షల క్వింటాళ్లకు రావాల్సిన ఆ ఇరవై రూపాయలు ఎక్కడికి పోతున్నాయి?" అని ప్రశ్నించారు. "రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేస్తున్నారు" అంటూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు.మొక్కజొన్న రైతుల పరిస్థితిని ప్రస్తావిస్తూ "నెల పదిహేను రోజులుగా రైతులు కల్లాల్లో మొక్కజొన్న కుప్పలు పోసి ఎప్పుడెప్పుడు తూకం వేస్తారా అని ఎదురుచూస్తున్నారు" అని అన్నారు. మొక్కజొన్న తడిస్తే "బూజు ఎక్కుతుంది, ఫంగస్ వస్తుంది, దేనికీ పనికిరాదు" అని తెలిసినా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. రైతులకు అవసరమైన బార్దాన్ సంచులు కూడా ప్రభుత్వం అందించలేకపోతూ, "సంచులు కొనుక్కోండి రైతులారా" అని చెప్పడం అన్యాయమని అన్నారు. రైతు ఒక సంచి ?30 నుండి 35వరకు కొనుగోలు చేస్తే ప్రభుత్వం మాత్రం ?21 మాత్రమే చెల్లిస్తోందని, దీంతో రైతు నేరుగా నష్టపోతున్నాడని పేర్కొన్నారు. "ప్రభుత్వానికే దొరకని సంచి రైతుకు ఎక్కడ దొరుకుతుంది?" నీవు ఒక స్థానిక ప్రజా ప్రతినిధివి ప్రభుత్వ విపువ్వ నీవే సంచులు తెప్పించ లేకపోతే రైతులు ఎక్కడనుండి తెచ్చుకుంటారని ప్రశ్నించారు. పైగా నీవే సంచులు తెచ్చుకోమనడం సిగ్గుచేటు అన్నారు. హమాలీలు లేరనే పేరుతో రైతులనే "మీరు పది మందిని తెచ్చుకుని, మీరే నిప్పుకోండి" అని చెప్పడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఓదెల కొనుగోలు కేంద్రంలో లారీలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తే సంక నాకండి అనడం ఎంతవరకు సబబు. హమాలీలు ఎక్కువ మొత్తంలో డబ్బులు అడుగుతున్నారని అన్న రైతుల తోటి కాళ్లు మొక్కు దండం పెట్టు, పనులు చేయించుకోవాలని ఇది కూడా నాకు చెప్తారా అని అనడం జరిగింది.మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను కొత్తగా ప్రచారం చేస్తున్నారని, కానీ గతంలో కూడా డీసీఎంఎస్ ద్వారా ఇదే విధంగా కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. శ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్, జూలపల్లి, పెద్దపల్లి వంటి ప్రాంతాల్లో గతంలో కూడా రైతులు మొక్కజొన్నను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకున్నారని పేర్కొన్నారు. "ఇదేదో కొత్త విషయం జరిగినట్టు మాట్లాడుతున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. ప్రెస్ మీట్‌లో వ్యక్తిగత దూషణల అంశాన్ని కూడా ఆయన బలంగా ప్రస్తావించారు. తనపై "నీ మొఖం ఎక్కడది? నీ బతుకు ఎక్కడది?" అని మాట్లాడడం ప్రజాప్రతినిధులకు తగదని అన్నారు. "నీ మొఖం ఉన్నట్టే నా మొఖం ఉంటుంది, నీ బతుకు ఉన్నట్టే నా బతుకు ఉంటుంది" అంటూ కౌంటర్ ఇచ్చారు. "నువ్వు మనిషివైతే ఎదుటివాడు మనిషిలా కనిపిస్తాడు, నువ్వు ఇంకోటి అయితే ఇంకోలాగా కనిపిస్తాడు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కుక్కలు, నక్కలు, లుచ్చాలు, దొంగలు" వంటి పదజాలం ఉపయోగించడం సరైంది కాదని, "లుచ్చ పని చేసేటోడికి అందరూ లుచ్చలాగే కనిపిస్తారు, దొంగ పని చేసేటోడికి అందరూ దొంగల లాగే కనిపిస్తారు" అంటూ తీవ్రమైన విమర్శలు చేశారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం "మిషన్ కాకతీయ" అసలు ఉద్దేశానికి అనుగుణంగానేనని చెప్పారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో పడాలి, భూసారం పెరగాలి అనే ఆలోచనతో ప్రభుత్వం 2015 లో మిషన్ కాకతీయ పథకం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. "పొలంలో పోయకపోతే నీ నోట్లో పోస్తానా?" అని ప్రశ్నిస్తూ విమర్శకులపై తీవ్ర స్థాయిలో స్పందించారు.కాలేజీ పక్కన వ్యవసాయ భూమిలో మట్టి వేసినా దాన్ని వక్రీకరించి చూపిస్తున్నారని అన్నారు. "కన్ను సరిగ్గా కనపడకపోతే నేనేం చేయాలి?" అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు.2009లో ఎమ్మెల్యేగా నువ్వు ఉన్న సమయంలోనే ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులు తవ్వించారని, ఇటుకబట్టీలకు మట్టి తరలింపులు జరిగాయని ఆరోపించారు. "ఈ మట్టి దొంగతనానికి ఆద్యుడివి నువ్వే" అని నేరుగా విమర్శించారు. దీ=ా ప్రభుత్వం వచ్చిన తర్వాతే మైనింగ్, ఇరిగేషన్ శాఖల ద్వారా నియంత్రణ తీసుకువచ్చి రైతులకు మట్టి వినియోగం ప్రోత్సహించిందని అన్నారు. గతంలో "నీ వారి ఇటుకబట్టీలకే అనుమతులు ఇప్పించావు" అని కూడా ఆరోపించారు.ఇసుక అక్రమాల అంశంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్య పల్లి, నారాయణపూర్, సుగ్లంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని ఆరోపించారు. (పట్టుబడిన ఇసుక లారీల వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను చూపించడం జరిగింది)."ఇసుక దందా ఎవరు చేస్తున్నారు?" అని ప్రశ్నిస్తూ, "ఒక్క ఇసుక లారీ కూడా తిరగకుండా ఆపితేనే నిజాయితీ అని నమ్ముతాం" అన్నారు. మీ నాయకులు సంబంధించిన ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ప్రస్తావించారు.నీవు నిజాయితీ పరునివైతే ప్రజల సంక్షేమాన్ని కోరుకున్నట్లయితే నీ నిజాయితీ నిరూపించుకోవడానికి గుట్టల నుండి గుట్ట బోరు నుండి మట్టి తీయడం ఆపివేయాలన్నారు. చెరువుల నుండి మట్టిని రైతులకు మాత్రమే ఇచ్చి భూసారం పెంచుకునే విధంగా చేయాలన్నారు. ఇటుక బట్టీలకు ఎట్టి పరిస్థితులలో ఇవ్వకుండా నిరోధించాలని పేర్కొన్నారు. వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలని, నీవు గతంలో చెప్పిన విధంగా గతంలో చెప్పిన విధంగా వరి ధాన్యం కేవలం బస్తాకు 40 కిలోల 650 గ్రాములు మాత్రమే బస్తాలో తూకం వేయించే విధంగా చూడాలన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, "నేను ఒక్క రూపాయి తినలేదు" అని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రతి గ్రామ దేవాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమని అన్నారు. "నువ్వు రైస్ మిల్లర్ల వద్ద, ఇటుక బట్టి యజమానుల వద్ద పైసలు తీసుకున్నావని నేను ప్రతి గుడిలో ప్రమాణం చేస్తా" అంటూ ప్రత్యర్థులపై ఆరోపణలు చేశారు. "దొంగతనం, లంగ పని, లుచ్చ పని అంతా మీదే" అంటూ తీవ్రమైన పదజాలం ఉపయోగించారు. "మాకు కూడా నోరు ఉంది, నీ ఒక మాట చెబితే మేము 100 మాటలు చెప్పగలము. కానీ సభ్యత సంస్కారం అడ్డం వస్తుంది" అని వ్యాఖ్యానించారు. అధికారం శాశ్వతం కాదని హెచ్చరిస్తూ, "ఇంకో రెండున్నర సంవత్సరాలు తర్వాత సినిమా చూస్తావు" అన్నారు. "పిల్లిని గదిలో వేసి కొడితే పులి అవుతుంది" అనే సామెతను ఉపయోగిస్తూ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు, అబద్ధాలతో గెలిచారని ఆరోపిస్తూ, ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.రైతులకు ప్రకటించిన రుణమాఫీ పూర్తిగా అందలేదని, సుల్తాన్‌పూర్ వంటి గ్రామాల్లో సీట్ కంపెనీల వారు 500 అధిక ధర తో కొనుగోలు చేస్తామని చెప్పినా కూడా, నేను బోనస్ ఇప్పిస్తానని చెప్పి ఐకెపి ద్వారా కొనుగోలు చేయించినా మీరు, అట్లు అమ్మిన అనేక మంది రైతులకు బోనస్ రావాల్సి ఉందని తెలిపారు.మీరు ఇచ్చింది కాదు ఇంకా ఇవ్వాల్సింది ఎంతో , ఎంతమందికి బోనస్ ఇవ్వాల్సి ఉందో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.తాను మాట్లాడిన ప్రతి అంశం స్థానిక పత్రికల్లో వచ్చిన కథనాలు, రైతుల ఫిర్యాదుల ఆధారంగానేనని, వ్యక్తిగత ద్వేషంతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేయడం, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తన ఉద్దేశమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,,గ్రాజూ మాజీ చైర్మన్ సందీప్ రావు, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు, గొడుగుల సతీష్, బోయిని శ్రీనివాస్, నాయకులు మోబిన్, పెంచల శ్రీధర్, సరేష్ , సతేంద్ర రాములు, బాబు, దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, గోపి, దయాకర్, అరుణ, కొండల్ రాజా, సమ్మయ్య , తిరుపతి రెడ్డి, ముత్యాల రాజయ్య, తీగల సదయ్య, రామ్ రెడ్డి, కోయిడ శ్రీనివాస్, రాపెల్లి శ్రీను, విజయ్ రాజ్, కాశి పాక వాసు, ముఖిమ్, ఆదిల్, యూసుఫ్, నరేష్ గౌడ్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ధర్మపురి, మెట్టు సమ్మయ్య,అజయ్, కిషోర్, లింగన్న, చంద్రయ్య, ప్రేమ్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్వర్ణ నంది అవార్డు గ్రహీత మంద వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

## ● ఖమ్మం బహుజన బంధువులు



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పేదలు, అనాథలు, అసంఘటిత రంగ కార్మికులకు 82 రోజులు పాటు అవిశ్రాంతంగా అన్నదానం, అల్పాహారం, పండ్లు మాస్కులు వేలాది మందికి అందించడంతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో మొగిలి ఎంటర్టైన్మెంట్ వారు సామాజిక సేవకుడు తెలంగాణ ఉద్యమ కారులు ఇండిపెండెంట్ జర్నలిస్టు మంద వెంకటేశ్వర్లు కు ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది అవార్డు అందజేయడాన్ని మహాత్మా జ్యోతిభా పూలే ఐడియాలజీసొసైటీ ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం (ప్రజావేదిక) లో వ్యస్థాపక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ అధ్యక్షతన బహుజన కులాల ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డు గ్రహీత మంద వెంకటేశ్వర్లు సతీమణి మంద సుశీల, కు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు ఆసఫ్ అలీ పాతకోటి వెంకటేష్ , వర్కింగ్ కమటీ యూనిటీ ఆఫ్ డైవరసిటీ (స్వచ్ఛంద సంస్థ ) అధ్యక్ష కార్యదర్శులు, కత్తి నెహ్రూ గౌడ్, జాఫర్ సాబ్, గౌడ సంఘం అధ్యక్షురాలు వట్టికూటి ఉమా వర్కింగ్ కమిటీ, జానపద యుద్ధ నౌక, పమ్మి రవి అంబేద్కర్ ఐడియాలాజిస్ట్ పాగి వెంకన్న, గోవింద గురవయ్య యంగల సుధా కుమారి, మిమిక్రీ భద్రా, బొమ్మెర ముత్యం నాకిరాకంటి మెడ ముత్తయ్య జాన పద, తెలంగాణా దుందాం కళాకారులూ గౌడ సంఘం మరియు వర్కింగ్ కమిటీ, మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, వర్కింగ్ కమిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రావుల హన్మాంతరావు, వెంకన్న వర్కింగ్ కమిటీ, పద్మశాలి సంఘం కమిటీ ఊరుకొండ వీరేశ్వర్ రావు, బొమ్మ వెంకట నారాయణ భద్రం, మహాత్మ జ్యోతిబా పూలే అడియాలజి సొసైటీ ఉపాధ్యక్షులు శాలివాహన సంఘం జిల్లా వర్కింగ్ సెక్రటరీ మల్లెల లక్ష్మి పతి, నర్సింహారావు, మంగలి సంఘం హన్మాంతరావు, కళ్యాణి మాట్లాడుతూ. కరోనా కార్య సూరుడు ప్రజాసేవకుడు ఇండిపెండెంట్ జర్నలిస్ట్ మందా వెంకటేశ్వర్లు దంపతులకు బహుజన కుల సంఘాలు స్వచ్ఛందసేవా సంఘాలు అందరూ మానవత్వం తో మంద వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడారు. ఘనంగా షాలువల్తో మెమోం టోలతో సన్మానంతో పాటుగా జానపద కళాకారులు ఆటపాటలతో పూలే ప్రాంగణంలో ఆహ్లాద్దకర వాతావరణం సృష్టించారు. మంద వెంకటేశ్వర్లు చేసిన విశిష్ట సేవలకు మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**- సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను ముందుకు తీసుకువెళ్లాలి - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు**






**రామగిరి, మే 21(ది క్రైమ్ న్యూస్):** సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు గురువారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, సమిష్టి కృషితో, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు.అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. యువ ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ, ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని, కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన కార్యమాన్ని అన్ని బదిలీ(షిఫ్ట్) లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ఐఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ అధికారి భరత్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్, మేనేజర్ పెంచలయ్య, డి వై పిఎం సునీల్ ప్రసాద్, పిట్ సెక్రెటరీలు గంగాధర్, కొమురయ్య ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వాగన్ అన్లోడింగ్ కు సరిపడా లారీలను సప్లై చేయాలి: పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి

**పెద్దపల్లి రైల్వే గుడ్ షెడ్‌లో యూరియా సరఫరా, రవాణాపై సమీక్షించిన డిసిపి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని గుడ్ షెడ్ లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ ప్రాంతాన్ని పెద్దపల్లి డిసిపి శ్రీ బి.రామ్ రెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పాటు హమాలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలపై చర్చించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా కోసం అధిక సంఖ్యలో లారీలను వినియోగిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న యూరియా ఎరువుల రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, వ్యవసాయ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన లారీ అసోసియేషన్ ప్రతినిధులతో డిసిపి మాట్లాడారు.వరి, మొక్కజొన్న రవాణా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగడంతో పాటు రైతులకు అవసరమైన యూరియా సరఫరా కూడా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూరియా బస్తాల సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని తెలిపారు.అదేవిధంగా రైల్వే వ్యాగన్ల నుంచి యూరియా బస్తాలను లారీలలోకి ఎక్కిస్తున్న హమాలీల దాహార్తిని తీర్చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు,లారీ అసోసియేషన్ ప్రతినిధులు, హమాలీలు పాల్గొన్నారు.

# జశ్వంత్ కుమార్‌కు ఘన సత్కారం



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీకి చెందిన ప్రసాద్ రావు తనయుడు ఎం. జశ్వంత్ కుమార్ ఇటీవల మలేషియా దేశంలోని కౌలాలంపూర్‌లో 11వ అంతర్జాతీయ మెగా ఫెడరేషన్, మలేషియా యోగ కల్చరల్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు నిర్వహించిన అంతర్జాతీయ యోగాసన ఛాంపియన్‌షిప్--2026లో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా జశ్వంత్ కుమార్‌ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి ప్రాంతానికి, దేశానికి గౌరవం తీసుకువచ్చిన జశ్వంత్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. మన ప్రాంతానికి చెందిన యువకుడు ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఇతర యువత కూడా జశ్వంత్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహిస్తే వారు అద్భుత ఫలితాలు సాధిస్తారని తెలిపారు. యోగ సాధన శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసాన్ని కూడా అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్ కుమార్ తండ్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీలేని కృషి : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీలేని కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి అన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు వయా ఎల్లమ్మబండ మెయిన్ రోడ్‌పై జరుగుతున్న 100 ఫీట్ రోడ్ వైడెనింగ్ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ అధికారులు, సీఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు ఎల్లమ్మబండ మెయిన్ రోడ్‌పై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు 100 ఫీట్ రోడ్ వైడెనింగ్ పనులు చేపట్టినట్లు చెప్పారు. గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన విషయాన్ని గుర్తుచేశారు. రోడ్ వైడెనింగ్‌లో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్ మధ్యలో ఉన్న భారీ బండరాళ్లను తొలగించడంతో పాటు, రోడ్ వైడెనింగ్ కారణంగా దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్ వైడెనింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు సూచించారు. రోడ్ పక్కన ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్‌ను త్వరితగతిన షిఫ్టింగ్ చేయాలని, డివైడర్ మధ్యలో బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు కోఆర్డినేషన్‌తో పనిచేస్తేనే పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. ఈ 100 ఫీట్ రోడ్ వైడెనింగ్ పూర్తయితే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి ఉపశమనం లభించడంతో పాటు టైమ్, ఫ్యూయల్ కూడా సేవ్ అవుతాయని చెప్పారు. ప్రజలకు సౌకర్యవంతమైన, మెరుగైన ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీనివాసరాజు, సీఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ డీఈ మౌనిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, ఎండీ ఇబ్రహీం, కాజా తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**గుండాల, మే 21 ( ది క్రైమ్ న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ పనుల ప్రదేశంలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ బడులకు పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు.అన్ని వసతులతో పాటు ఉచితంగా నాణ్యమైన విద్య లభించే ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన ఉపాధి హామీ కూలీలకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అత్యుత్తమ బోధన అందుతుందని చెప్పారు. తమ పాఠశాల ఉపాధ్యాయుల కృషితో గత విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె గర్వంగా ప్రకటించారు. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థులకు లభించే ప్రయోజనాలను ఆమె ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ప్రతిరోజు ఉదయం పౌష్టికాహారంగా రాగిజావా, వారానికి మూడు రోజులు కోడిగుడ్లతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ఈ సదుపాయాలన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి





సంతోష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు గొడుగు బాలరాజు, కళాసికం ఉపేందర్ రావు, మోకాళ్ళ గంగా భవాని, దేవనబోయిన లింగయ్య, వార్డు సభ్యులు మైస రమేష్, పండుగ ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్లు రొయ్యల సునీత, అన్నేపర్తి స్వర్ణలత గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా - ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా

## ● గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధికి నిరంతరం కృషి ● కల్వచర్ల స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం ● గ్రామ సర్పంచ్ రేండ్ల శారద- కుమారస్వామి

**రామగిరి, మే 21(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని రాళ్లమాటు వద్ద ఉన్న స్మశాన వాటికకు ఈరోజు సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా అందించే కార్యక్రమం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద- కుమారస్వామి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విద్యుత్ సరఫరా ఏర్పాటు కోసం సహకరించిన స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, మంథని డివిజన్ విద్యుత్ శాఖ డిఈ ప్రభాకర్ కి, ఏడి వెంకటరమణ కి, ఏఈ మహేందర్ రెడ్డి కి, లైన్మెన్ ఆకుల శ్రీనివాస్ లకి కల్వచర్ల గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజోపయోగ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకరించిన ప్రతి ఒక్కరికీ కల్వచర్ల గ్రామపంచాయతీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామ ప్రజల



అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో




రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

# ఎడ్లు కొనుగోలు చేసి వస్తుండగా దారి దోపిడీ

## ● ఆటో ట్రాలీ అడ్డగించి రైతు, డ్రైవర్‌పై దాడి ● నగదు, బంగారు ఉంగరం, ఫోన్ పే ద్వారా డబ్బుల దోపిడీ

**జమ్మికుంట మే 21 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణ పరిధిలో కొంతమంది వ్యక్తులు ముఠా గా ఏర్పడి రైతు తోపాటు డ్రైవర్‌పై దాడి చేసి నగదు, బంగారు ఉంగరం, ఫోన్ పే ద్వారా డబ్బులు లాక్కున్న ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం తూర్పాయగూడెం గ్రామానికి చెందిన నల్లమల్ల ఆంజనేయులు (45), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

ఈ నెల 20వ తేదీన ఆవుల రాములు అనే వ్యక్తి ఆటో ట్రాలీ (టీఎస్ 08 యు డి 5457)ని కిరాయికి తీసుకొని పెద్దపల్లి జిల్లా పోత్కాపల్లి వెళ్లి అక్కడ వంగ సదానందం వద్ద మూడు ఎడ్లను కొనుగోలు చేశారు. ఎడ్లను ఆటో ట్రాలీలో ఎక్కించుకొని రాత్రి సమయంలో ఇందిరానగర్ వైపు బయలుదేరారు. రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో జమ్మికుంట అమరవీరుల స్థూపం వద్దకు చేరుకోగా, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆటో ట్రాలీని అడ్డగించారు. "ఎడ్లను దొంగతనంగా తీసుకొస్తున్నారా" అంటూ రైతు మరియు డ్రైవర్‌ను కిందికి దింపి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తర్వాత వారిని ఎఫ్ సి ఐ గోదాం సమీపంలోని మేకల మార్కెట్ వద్దకు తీసుకెళ్లి బెదిరింపులకు గురి చేసి, ఫిర్యాదిదారుడి వద్ద ఉన్న రూ.8 వేల నగదు లాక్కొన్నారు. అంతేకాకుండా సెల్‌ఫోన్ తీసుకొని పిన్ నెంబర్ చెప్పమని కొట్టి, ఫోన్ పే ద్వారా మరో రూ.3 వేల రూపాయలు తమ ఖాతాలకు బదిలీ చేసుకున్నట్లు సమాచారం. అలాగే బాధితుడి చేతికి ఉన్న అర తులం బంగారు ఉంగరాన్ని కూడా అపహరించారు. అలాగే డ్రైవర్ ఆవుల రాములును కూడా కొట్టి, అతని వద్ద ఉన్న రూ.1,000 నగదు లాక్కొని, ఫోన్ పే ద్వారా మరో రూ.6 వేల రూపాయలు బలవంతంగా పంపించుకున్నట్లు తెలిపారు. ఇంకా రూ.1 లక్ష ఇవ్వాలని బెదిరిస్తూ బాధితులను రైల్వే స్టేషన్ వైపు తీసుకెళ్తుండగా, ఉదయం సుమారు 3:30 గంటల సమయంలో రైతు, డ్రైవర్ గట్టిగా అరవడంతో అక్కడికి ప్రజలు చేరుకున్నారు. దీంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో సుమారు రూ.38 వేల విలువైన నగదు, బంగారు




ఉంగరం దోపిడీకి గురైనట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. రాత్రి వేళలో ప్రయాణం చేయాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. మొత్తం 11 మంది గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాపూజీ నగర్ కి చెందిన వ్యక్తి మృతి..

# కేసు నమోదు... దర్యాప్తు ప్రారంభం

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్‌కు చెందిన రావులపల్లి రాధాకృష్ణ (42) మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాధాకృష్ణ పెయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కుటుంబ కలహాల కారణంగా భార్యతో వేర్వేరుగా నివసిస్తున్నాడు. భార్య దూరమైన తర్వాత మద్యానికి బానిసై, ఎలాంటి పని చేయకుండా బయటే తిరుగుతూ ఉండేవాడని తెలిపారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శివాజీ నగర్ మార్కెట్ ప్రాంతంలో



రాధాకృష్ణ అపస్మారక స్థితిలో ఉన్నట్లు కూరగాయల వ్యాపారి ఫోన్ ద్వారా ఆయన పెద్ద కుమారుడు రావులపల్లి లక్ష్మణ్‌కు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకుని చూడగా రాధాకృష్ణ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రాధాకృష్ణ మృతి వడదెబ్బ కారణంగా జరిగిందా లేదా ఇతర కారణాలున్నాయా అన్న కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై మనోహర్ వెల్లడించారు.

# తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వెలిచాల రాజేందర్ రావు




**కరీంనగర్ టౌన్, మే21(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్‌ను కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయ ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీవీ ఆనంద్‌కు వెలిచాల రాజేందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి, నూతన బాధ్యతలు స్వీకరించినందుకు గాను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

# ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

## అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

# మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!

మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.



# పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.



## షుగర్,బీపీ కంట్రోల్ లో ఉంచాలంటే.. పరగడుపునే వీటిని తినాలంట!

మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ అని కూడా పిలుస్తుంటారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనదేశంలో షుగర్ లేదా డయాబెటిస్ వ్యాధితో బాధపడేవాళ్లు ఉన్నారు. వాస్తవానికి షుగర్ వ్యాధిని కంట్రోల్ చేయడానికి మెడిసిన్ ఉంది కానీ పూర్తిగా నయం చేసే మెడిసిన్ ఇప్పటిదాకా రాలేదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 83 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. అదే సమయంలో సుమారు 22 మిలియన్ల మంది అధిక రక్తపోటు సమస్యతో జీవిస్తున్నారు. ఒక వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా ఉంచుకోవడం చాలా అవసరం. ఈ రెండింటినీ బ్యాలెన్స్ గా ఉంచడానికి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తి రక్తంలో చక్కెర,రక్తపోటును నియంత్రించడంలో ఆహారాలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ఫైబర్, కొవ్వు తీసిన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే సమతుల్య ఆహారం రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, ఇన్సులిన్ నిరోధకతను నిరోధిస్తుంది. అంతేకాకుండా ఉప్పు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన ఆహారాలు, పానీయాలను ఉదయాన్నే పరగడుపున తీసుకోవడం ద్వారా మధుమేహం, అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. నిపుణులు తెలిపిన ప్రకారం డయాబెటిస్, రక్తపోటు అదుపులో ఉండటానికి ఉదయం ఖాళీ కడుపుతో ఏమి తినాలో ఇక్కడ చూడండి. మెంతుల నీరు మెంతులు శరీర వేడిని తగ్గించడానికి సహాయపడే అద్భుతమైన పదార్థం. మెంతుల విత్తనాలు మధుమేహాన్ని నియంత్రించడానికి విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. అంతేకాకుండా ఈ మెంతుల విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర గ్రహించబడటాన్ని నెమ్మదిస్తుంది. మెంతుల విత్తనాలను రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపున తీసుకోవాలి. టొమాటో, దానిమ్మ రసం టొమాటో, దానిమ్మ రెండింటిలోనూ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా టొమాటోలో లైకోపీన్ ఉంటుంది. ఇది కొవ్వు, రక్తపోటును తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. అదే సమయంలో దానిమ్మ శరీరంలో బ్లడ్ సర్కులేషన్ మెరుగుపరచడానికి, వాపును తగ్గించడానికి సహాయపడుతుంది. ఇలాంటి టొమాటో రసంతో దానిమ్మ రసం కలిపి ఉదయం పరగడుపున తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్, రక్తపోటు అదుపులో ఉంటాయి. %ూశీషవతీవస దీఎ% సమ్మర్ లో తాగాల్సిన జ్యూస్ ఇదే..దీని ప్రయోజనాలు తెలిస్తే అర నిమిషం ఆగరు! అవిసె గింజలు అవిసె గింజల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటివి అధికంగా ఉంటాయి. అవిసె గింజలను ఉదయం తీసుకోవడం చాలా మంచిది. ఈ గింజలు బ్లడ్ లో షుగర్ లెవల్, రక్తపోటును నియంత్రణలో ఉంచడంలో సహాయపడతాయి. అవిసె గింజల్లోని అధిక ఫైబర్ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదింపజేయడం ద్వారా రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇలాంటి అవిసె గింజలను మెత్తగా పొడి చేసి నీటిలో కలిపి ఉదయం నిద్రలేచిన వెంటనే పరగడుపున తాగితే..షుగర్, బీపీ అదుపులో ఉంటాయి. పసుపు కలిపిన నిమ్మరసం పసుపు అనేది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్న అద్భుతమైన సుగంధ ద్రవ్యం. పసుపు రక్తంలో చక్కెర,రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.

## రోజూ ఈ జ్యూస్ తాగండి..
# వంద ఆరోగ్య ప్రయోజనాలు పొందండి!





మనకు అనేక రకాల పండ్ల జ్యూస్ తెలుసు కానీ గోధుమ గడ్డి జ్యూస్ లో ఉన్న పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ పండ్ల జ్యూస్ లో కూడా లభించవు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా గోధుమ గడ్డి జ్యూస్ మన శరీరానికి ఎంతగా ఉపయోగపడుతుందో ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. రోగ నిరోధక వ్యవస్థను అభివృద్ధి పరచడానికి సహాయ పడే మిటమిన్లు ఉన్నాయి.. గోధుమ గడ్డి జ్యూస్ తో బోలెడు ఆరోగ్యం గోధుమ గడ్డి జ్యూస్ కోలాజెన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తూ యవ్వనంగా ఉండటానికి దోహదపడుతుంది. మొహం పై మొటిమలు రాకుండా పోరాడుతుంది.ఈ జ్యూస్ లో ఉన్న పోషకాలు జీర్ణ ఎంజైమ్ ల ఉత్పత్తిని మెరుగుపరుస్తూ ఆహారంలోని పోషకాలను శరీరానికి అందించడానికి ఉపయోగపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలిగిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. షుగర్ కు, చెడు కొలెస్ట్రాల్ కు చెక్ గోధుమగడ్డి జ్యూస్ యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనాలలో రక్తంలో షుగర్ ని తగ్గించడానికి దోహదపడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఉపయోగంగా ఉంటుంది. గోధుమ గడ్డి జ్యూస్ ని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని పూర్తిగా కరిగిస్తుంది.గుండె సంబంధిత వ్యాధులను గోధుమ గడ్డి జ్యూస్ తో చెక్ పెట్టొచ్చు. క్రమం తప్పకుండా జ్యూస్ తాగినట్లయితే కొలెస్ట్రాల్ ను కొంత కంట్రోల్ చేసుకునే గోధుమ గడ్డి జ్యూస్ పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తికి గోధుమ గడ్డి జ్యూస్ పని వలన బాగా ఒత్తిడికి గురయ్యే వారికి ఒత్తిడిని తగ్గించడానికి ఈ జ్యూస్ ఒక మెడిసిన్ లాగా పని చేస్తుంది. రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడంతో అంటువ్యాధులు కానీ ఏ ఇతర వ్యాధులు సోకకుండా ఈ జ్యూస్ మన శరీరంలో నిరంతరం పోరాడుతుంది. నెలసరి సమయాల్లో మహిళలకు అధిక రుతుస్రావం సమస్యను తగ్గించటానికి గోధుమ గడ్డి జ్యూస్ ఉపశమనం కలిగిస్తుంది. గోధుమ గడ్డిని ఇంట్లోనే పెంచుకోండిలా చిన్న చిన్న మట్టి పాత్రలు లేదా ఖాళీ డబ్బాలలో చెక్కపొట్టు, వరిపొట్టు ,ఎర్రమట్టి మూడు కలిపి ఒక పాత్రలో వేసి కలిపిన మిశ్రమం పైన గోధుమలు చల్లి మట్టి వేసి, మట్టి తడిసేంతవరకు వాటర్ పోసి ఉదయాన్నే పాత్రలను సూర్యరశ్మికి పెట్టి మధ్యాహ్నం నుండి కొద్దిగా చల్లటి ప్రాంతంలో పెట్టుకున్నట్లైతే 15 రోజుల నుండి 20 రోజుల ప్రాంతంలో గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోవడానికి అనువుగా పెరుగుతుంది. తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి! గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోండిలా ఈ సమయంలో పెరిగిన గడ్డిని కాండం వరకు కోసుకొని గడ్డిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కట్ చేసిన గడ్డిని మిక్సీ గిన్నెలో వేసి గడ్డి తో పాటు కొద్దిగా వాటర్ కలిపి జ్యూస్ చేసుకొని వాటర్ కలిపిన జ్యూస్ లో పొడి పిప్పిని తీసివేసి ఆ విధంగా రోజు గోధుమ గడ్డి జ్యూస్ తీసుకోవడం వల్ల ఇంకా మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి..అయితే రోజు జ్యూస్ తాగాలి అనుకునేవారు రెండు మూడు పాత్రలో గోధుమ గడ్డిని పెంచుకున్నట్లయితే గడ్డి లేతగా ఉన్నప్పుడే ముదిరిపోక ముందే గడ్డి కోసుకొని జ్యూస్ చేసుకుంటే బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి.

# కూల్ డ్రింక్స్‌తో నోటి క్యాన్సర్ ముప్పు..

## తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. కానీ నేటి ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతరం కూల్ డ్రింక్స్, స్వీట్ డ్రింక్స్ అంటూ తీపి పానీయాలకు బానిసలవుతున్నారు. వీటివల్ల కలిగే అనర్థాల గురించి తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజుకు ఒక్క తీపి పానీయం తాగే మహిళలకు నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఐదు రెట్లు ఎక్కువ అని తేలింది! నోటి కుహరంలో ఏర్పడే క్యాన్సర్ మహిళల్లో వేగంగా పెరుగుతోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా పొగత్రాగని, మద్యం సేవించని యువతుల్లో ఈ క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడం వైద్య నిపుణులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. జమా ఓటోలారిన్జాలజీ-హెడ్ అండ్ నెక్ సర్జరీ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం ప్రకారం, తీపి పానీయాలకు పెద్దపేగు , జీర్ణశయాంతర క్యాన్సర్‌లతో సంబంధం ఉందని తెలిపింది. కానీ, తల, మెదడు క్యాన్సర్‌లతో వాటి సంబంధంపై ఇప్పటివరకు పెద్దగా పరిశోధనలు జరగలేదు. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం చేసిన ఈ అధ్యయనం ఎన్నో ఆసక్తికర విషయాలను వెల్లడించింది. అయితే “నోటి కుహర క్యాన్సర్.. రొమ్ము , పెద్దపేగు క్యాన్సర్ కంటే తక్కువ . ప్రతి సంవత్సరం 100,000 మందికి 4-4.3 కేసులు నమోదవుతున్నాయి. అయితే, పొగత్రాగని, మద్యం సేవించని మహిళల్లో నోటి కుహర క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది” అని అధ్యయన ప్రధాన రచయిత , వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ యొక్క ఓటోలారిన్జాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రిటనీ బార్బర్ పేర్కొన్నారు. %ూశీషవతీవస దీఎ% తీపి పదార్థాలు నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఊబకాయం అనేక రకాల క్యాన్సర్లకు ముఖ్యంగా నోటి క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, తీపి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో మంట, డయాబెటిస్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇవి కూడా క్యాన్సర్‌కు కారణమయ్యేవే అని చెబుతున్నారు. నోటి క్యాన్సర్ అంటే ఏమిటి? నోటి క్యాన్సర్ మీ నోటి లోపల ఏర్పడుతుంది. ఇది పెదవులు, చిగుళ్ళు, నాలుక, బుగ్గలు, నోటి పైకప్పు లేదా నోటి దిగువ భాగంలో ఎక్కడైనా సంభవించవచ్చు. సాధారణంగా నోటిలో వచ్చే సమస్యల్లాగే ఇది కూడా మొదలవుతుంది. తెల్లటి మచ్చలు లేదా రక్తస్రావం అయ్యే పుండ్లు వంటివి కనిపిస్తాయి. కానీ సాధారణ సమస్యలకు, క్యాన్సర్‌కు మధ్య తేడా ఏమిటంటే, ఈ మార్పులు రెండు వారాల్లో తగ్గవు. చికిత్స చేయకుండా వదిలేస్తే, నోటి క్యాన్సర్ మీ నోరు , గొంతు నుండి తల , మెడలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నోటి కుహర క్యాన్సర్ నిర్ధారణ అయిన ఐదేళ్ల తర్వాత 63 శాతం మంది మాత్రమే జీవించి ఉన్నారు. అందుకే, నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. నోటి క్యాన్సర్ సంకేతాలు, లక్షణాలు: నోటి క్యాన్సర్‌కు సంబంధించిన అనేక సంకేతాలు , లక్షణాలు సాధారణ సమస్యలు లేదా నోటిలో వచ్చే మార్పులుగా పొరబడే అవకాశం ఉంది.పెదవిపై లేదా నోటి లోపల పుండ్లు సులభంగా రక్తస్రావం అవుతాయి, రెండు వారాల్లో నయం కావు. నోటిలో కారణం లేకుండా రక్తస్రావం అవడం. ముఖం , మెడపై లేదా నోటిలో తిమ్మిరి, నొప్పి లేదా సున్నితత్వం కనిపించడం. నమలడం లేదా మింగడం, మాట్లాడటం లేదా దవడ లేదా నాలుకను కదిలించడంలో ఇబ్బంది. కారణం లేకుండా బరువు తగ్గడం. దీర్ఘకాలిక దుర్వాసన రావడం వంటి లక్షణాలు కన్పించవచ్చు. కాబట్టి, వీటిని తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. అనారోగ్యాల పాలు చేస్తున్న తీపి పానీయాలు తాగడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నోటిలో ఎలాంటి మార్పులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించండి. ముందు జాగ్రత్తలు తీసుకుంటే, నోటి క్యాన్సర్ ముప్పును నివారించవచ్చు.

# మార్కెట్

## సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల్లో భారత్ ఒకటి

### కేంద్రమంత్రి సింధియా



సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. భారత్ కన్నా ముందు చైనా, ఫిన్లాండ్, స్వీడన్, దక్షిణా కొరియా మాత్రమే ఈ టెక్నాలజీ ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెలికాం కంపెనీలు విలీనవుతున్నాయన్నారు. భారత్‌లో నాలుగు కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ కస్టమర్స్ ఉండగా.. నేడు ఈ సంఖ్య 1.2 మిలియన్లకుపైగా పెరిగిందన్నారు. అప్పుడు 25కోట్ల మంది ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయ్యారని.. ప్రస్తుతం 97కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నట్లు తెలిపారు. 2014లో ఆరు కోట్ల మందికి బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ ఉందని.. ఆ సంఖ్య నేడు 94 కోట్లకు చేరుకుందని.. ఇది అమెరికా మొత్తం జనాభా కంటే ఎక్కువ అని తెలిపారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేస్తోందని.. వీటిని 5జీగా మారుస్తామని మంత్రి చెప్పారు. ఈ పని జూన్ నాటికి పూర్తవుతుందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద జరుగుతోందన్నారు. ప్రభుత్వం డైరెక్ట్-టు-డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా చెప్పారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకోవడమే కాకుండా.. ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపించాయన్నారు. ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రెండు కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చామని సింధియా చెప్పారు. ఇందులో ఒకటి రిలయన్స్, మరొకటి భారతీ ఎయిర్‌టెల్‌కు జారీ చేసినట్లు వివరించారు.

# భారత్‌లో ఆస్టర్ ఎస్‌యూవీని లాంచ్ చేసిన ఎంజీ మోటార్స్..

## ఫీచర్స్, ధర వివరాలు ఇవే..!




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తొలిసారిగా ఆస్టర్ యూఎస్‌వీని భారత్ మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉండడం విశేషం. ఏఐ టెక్నాలజీ ఉన్న తొలి ఎస్‌యూవీ ఇదే కావడం విశేషం. ఈ ఎస్‌యూవీ దాదాపు రూ.10లక్షలు (ఎక్స్‌షోరూం) ప్రారంభ ధరకే అందుబాటులో ఉంటుంది. ఈ యూఎస్‌వీకి ‘బ్లాక్‌బస్టర్ ఎస్‌యూవీ’గా పేరు పెట్టింది. ఈ వెర్షన్‌లో వాహనం ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. తద్వారా మరిన్ని ప్రీమియం ఫీచర్లను సరసమైన ధరకు అందుబాటులో ఉండొచ్చు. ఈ సారి కంపెనీ 1.3-లీటర్ టర్బోచార్జ్డ్ పెట్రోల్ ఇంజిన్‌ను తొలగించింది. ఇప్పుడు ఎంజీ ఆస్టర్ 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో రానున్నది. ఈ ఇంజిన్ 109 బీహెచ్‌పీ పవర్, 144 ఎన్ఎం టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్‌తో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, లేదంటే.. 8 స్పీడ్ సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభించనున్నది. 2025 ఆస్టర్ రూ.13 లక్షల (ఎక్స్-షోరూమ్) కంటే తక్కువ ప్రారంభ ధరకు పనోరమిక్ సన్‌రూఫ్‌ను అందించే ఏకైక ఎస్‌యూవీ అని ఎంజీ పేర్కొంది. ఇది షైన్ వేరియంట్‌లో అందుబాటులో ఉంది. దాంతో పాటు ఇప్పుడు సెలెక్ట్ వేరియంట్‌కు ఆరు ఎయిర్‌బ్యాగులు, ఐవరీ లెదర్ సీట్లతో రానుంది. ఇది మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా మారుస్తుంది. ఈ ఎస్‌యూవీకి అనేక ప్రీమియం, అధునాతన ఫీచర్లు జోడించింది. ముందు వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, ఆటో-డిమ్మింగ్ ఐఆర్‌వీఎం వంటివి డ్రైవింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మారుస్తాయి. దాంతో పాటు ఇది కొత్త ఐ స్మార్ట్ 2.0 సిస్టమ్‌తో వస్తుంది. ఇది అధునాతన వినియోగదారు ఇంటర్‌ఫేస్, 80 కంటే ఎక్కువ కనెక్ట్ ఫీచర్స్‌తో వస్తుంది. స్పెషల్ ఫీచర్లలో జియో వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్‌తో రానుంది. డిజిటల్ కీ యాక్టివిటీతో కలిపిన యాంటీ-థెఫ్ట్ ఫీచర్ నెట్‌వర్క్ కనెక్షన్ లేకుండానే సేఫ్టీని అందిస్తుంది. అలాగే, ఇది వెదర్, క్రికెట్ అప్‌డేట్స్, కాలిక్యులేటర్, సమయం, తేదీ, రోజువారీ సమాచారం, రాశిఫలాలు, డిక్షనరీ, వార్తలు, నాలెడ్జ్ కోసం వాయిస్ కమాండ్స్ సైతం అందిస్తుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సేల్స్ అండ్ ఆపరేషన్స్ డైరెక్టర్ రాకేశ్ సేన్ మాట్లాడుతూ.. ఎంజీ ఆస్టర్ ప్రస్తుతం కొత్త విశ్వాసంతో మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. కేవలం కారు మాత్రమే కాకుండా గొప్ప డ్రైవింగ్ అనుభవం కోరుకునే వారికి సరైన ఎస్‌యూవీ అని తెలిపారు. ఎంజీ మోటార్ ఇండియా వందకుపైగా దేశాల్లో ఉనికిలో ఉండగా.. గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ అయిన ఎస్ఏఐసీ మోటార్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక జాయింట్ వెంచర్. ఈ జాయింట్ వెంచర్‌ని 2023లో స్థాపించారు.

# రామగుండం..అగ్నిగుండం

## ఎండల తీవ్రతతో ప్రజల బెంబేలు

రామగుండం,మే21 : రోహిణీ కార్తె ముందు రోజుల పగిలే ఎండలు కొట్టడం ప్రకృతి సహజ వైపరీత్యం. కానీ, ఈసారి కార్తెకు వారం రోజుల ముందు నుంచే ఎండలు ఉగ్రరూపం దాల్చడంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం అగ్నిగుండంగా తయారైంది. ఈ నేపథ్యంలో గురువారం రామగుండంలో ఎండ తీవ్రత ప్రమాద స్థాయిలో ఉందని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ హెచ్చరిక జారీ చేసింది. ఈమేరకు పారిశ్రామిక ప్రాంతంలోని పలువురి మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపించడంతో హడలెత్తిపోయారు. మధ్యాహ్నం 12 గం.ల నుంచి 4 గం.ల వరకు ఎట్టి పరిస్థితిలోనూ బయటకు రావొద్దని హెచ్చరించింది. వీలైనంత వరకు ఇంటిలోనే ఉంటూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తాగాలని సూచిక జారీ చేసింది. ఐతే గత నాలుగు రోజులుగా రామగుండంలో ఊహించని స్థాయిలో ఎండలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతల భయానికి జనాలు ఇళ్ల నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. చుట్టూ వివిధ భారీ పరిశ్రమలు ఉండటంతో మిగతా ప్రాంతాల కంటే గోదావరిఖనిలో ఎండ దగదు ప్రమాద స్థాయిలో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 25 నుంచి రోహిణీ కార్తె ఆరంభం కావడంతో అప్పటి పరిస్థితి తలచుకొని భయపడుతున్నారు.

# బక్రీద్ సెలవు 27న కాదు... 28కి మార్పు

అమరావతి,మే21 : ముస్లిం లు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గతంలో ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక క్యాలెండర్ ప్రకారం.. మే 27వ తేదీ బక్రీద్ సెలవుగా ప్రకటించారు. అయితే చంద్రదర్శనం ఆధారంగా పండుగ తేదీ మారింది. దాంతో సెలవు రోజును కూడా మార్చాలని ఏప రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వాహణాధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు సీఈవో చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించింది. అనంతరం సెలవును మే 28కి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోవో జారీ చేశారు.

# గుంటూరు జిల్లాలో అగ్నిప్రమాదం

గుంటూరు,మే21 : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ స్క్రాప్ గోడౌన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గోడౌన్‌లో నిల్వ ఉంచిన పాత ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు మంటలకు ఆహుతి అయ్యాయి. మంటలు చెలరేగిన కొద్ది సేపటికే అవి షెడ్డు అంతటా వేగంగా వ్యాపించాయి. దీంతో భారీ అగ్నికీలలు ఎగిసిపడుతూ, దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసింది. ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమిక సమాచారం. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా క్రీడా దినోత్సవం

హైదరాబాద్,మే21 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 'క్రీడా దినోత్సవం'ను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు మరియు అధికార యంత్రాంగం పర్యవేక్షణలో జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, యువత, క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని గచ్చిబౌలి జీఎంసీబీ స్టేడియం, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, జింఖానా గ్రౌండ్స్, సైక్లింగ్ వెలోడ్రోమ్ తదితర క్రీడా వేదికల్లో ఇంటర్ స్టేడియా కాంపిటీషన్స్ నిర్వహించబడ్డాయి. పోటీల్లో అథెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫెన్సింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, ఫుట్‌బాల్, చెస్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవి ఈ పోటీలను స్వయంగా పర్యవేక్షించారు. ఆమె వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలుసుకుని ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. యువతతో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని వివిధ వర్గాల ప్రజల నుండి ఈ కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు, అన్ని వయస్సుల వారు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొనే అవకాశాలను కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు రవితేజ, సుజాత, శ్రీనివాస్, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు రవికుమార్, రాజ్‌వీర్, నందకిషోర్, కన్నం మధు, పీఆర్‌వో కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

**19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం**

**టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి**

అమరావతి,మే21 : హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో వినిపించాలన్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చ జరగాలన్నారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# ఏపిలో భారీ పెట్టుబడులపై బాబు ఫోకస్

## ఒప్పంద ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలి

## వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

## మంత్రుల కమిటీతో భేటీలో సిఎం సూచనలు



అమరావతి,మే21 : విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు. భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

## ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి

## డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి

## త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం

## ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు

## 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,మే21 : 'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷–లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్దేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరఫున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎండీ గౌతమి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

## విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷–టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷–డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

## విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి

## 8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు

## ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

## పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సమీక్షలో మంత్రి పొన్నం

హైదరాబాద్,మే21 : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷–దదె కడుతున్నప్పటికి మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమిక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు. అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తే మంచిది కాదనీ హెచ్చరించారు.



# మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణేశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణేశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.




# చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.ం







# ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు




# బాబీ డియోల్ బందర్ మూవీ

ఇ‌బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్. 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్లాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell :
7989575563, Mail:thecrimenews123@gmail.com

